ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
గురువారం 19 సెప్టెంబరు 2024







హార్దిక శుభాకాంక్షలు

ABN ఆంధ్రజ్యోతి కి
22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు





టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా నుంచి
ఉత్తర్వులు స్వీకరిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

EDUCATION | EMPLOYABILITY | ENTREPRENEURSHIP
TASK®
TELANGANA ACADEMY FOR SKILL AND KNOWLEDGE

నిస్వార్థ సేవాపరులు... నిగర్వి, అలుపెరుగని ప్రజాసేవకులు
యువతకు మార్గదర్శకులు... కాంగ్రెస్ రాష్ట్ర నేత, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

శ్రీ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ & నాలెడ్జ్ (TASK)
చీఫ్ ఆపరేటింగ్ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన
శుభ సందర్భంగా వారికివే మా హార్దిక శుభాకాంక్షలు

Best Wishes From..

ఐక్యత ఫౌండేషన్
కల్వకుర్తి నియోజకవర్గం



శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
టాస్క్ సీవోవో
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్
కల్వకుర్తి -నియోజకవర్గం

చివరికి మిగిలింది కన్నీరే..

నాటేసే సమయానికి ఎండిన బోరు

విధిలేక పశువులను మేపుతున్న రైతు

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో ఈ ఏడాది ఆశించిన మేర వర్షాలు కురువలేదు. దీంతో చాలావరకు వ్యవసాయ బోర్లు ఎండిపోతున్నాయి. తాటిపర్తికి చెందిన చాకలి జంగయ్యకు రెండు ఎకరాల భూమి ఉంది. అది కూడా నిషేధిత జాబితాలో ఉంది. పంట సాగుకు తెలిసిన వారి వద్ద రూ. 50వేల వరకు అప్పు చేశాడు. పొలం దున్ని వరి నారు పోశాడు. నాటు వేద్దామనుకునే సమయానికి బోరు పూర్తిగా ఎండిపోయింది. నాలుగు రోజుల నుంచి చుక్కనీరు రాకపోవడంతో విధిలేక నారు మడిలో పశువులను మేపుతున్నాడు.

-యాచారం, సెప్టెంబరు 18 :



తాటిపర్తి గ్రామంలో నారు మడిలో పశువులను మేపుతున్న రైతు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ


శంకర్‌పల్లి, సెప్టెంబరు 18: చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఈఓ సుశీందర్‌రావు అన్నారు. బుధవారం ఆయన శంకర్‌పల్లిలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అంటూ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులే తల్లిదండ్రులుగా వ్యవహరించి మంచి చెడ్డలు చూసుకోవాలన్నారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటుగా ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ అక్బర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ మధురవేణి పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతను విధిగా పాటించాలి



మానవహారంలో విద్యార్థులు

పెద్దేముల్, సెప్టెంబరు 18 : వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని ఎంపీవో రతన్‌సింగ్ సూచించారు. మండలంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కందనెల్లి గ్రామంలో విద్యార్థుల చేత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తా వద్ద మానవహారం ఏర్పాటు చేసి అధికారులు విద్యార్థులు, గ్రామస్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శివకుమార్, పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌పై ఫిర్యాదు

షాద్‌నగర్, సెప్టెంబరు 18: డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలనకు కలెక్టర్ వస్తున్న సమాచారం ఇవ్వడంలో మున్సిపల్ కమిషనర్ సి. వెంకన్న ప్రొటోకాల్ ఉల్లంఘించారని వైస్‌చైర్మన్ నటరాజన్ మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్‌కు రాసిన లేఖను ఆయన బుధవారం మీడియాకు విడుదల చేశారు. కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని అందులో పేర్కొన్నారు. కిందిస్థాయి అధికారులతో ఆహ్వానాలు పంపిస్తూ తమను కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పాల బిల్లు చెల్లించాలని
పాడి రైతుల ఆందోళన




ఆమనగల్లులో జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న పాడి రైతులు, నాయకులు

ఆమనగల్లు , సెప్టెంబరు 18: విజయ పాడి రైతులకు 3 నెలల నుంచి పాల బిల్లులు చెల్లించడం లేదని బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పాడిరైతులు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, మాజీ జెడ్పీటీసీ అనురాధపత్యానాయక్ పాల్గొన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అక్కడి నుంచి ర్యాలీగా రాజీవ్ చౌక్ వద్దకు చేరుకొని హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాడి పరిశ్రమ ఆధారంగా జీవనం సాగిస్తున్న రైతులకు నెలల తరబడి బిల్లులు చెల్లించకపోవడం పట్ల ఆగ్రహిస్తూ రోడ్డుపై పాలు పారబోశారు. బిల్లులు చెల్లించే వరకు కదిలేదిలేదని రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు భీష్మించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలబిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆరోపించారు. బిల్లులు రాకపోవడం వల్ల పశు పోషణకు పాడి రైతులు అప్పులు చేయాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు వెంటనే చెల్లించకపోతే ట్రాక్టర్లతో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరిత పంతూనాయక్, మాజీ సర్పంచ్ సోన శ్రీను నాయక్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్‌గౌడ్, నాయకులు గుత్తి బాలస్వామి, ఎంగిళి రఘు, పరమేశ్, రమేశ్ నాయక్, వెంకటేశ్, బద్దు, మల్లేశ్ పాల్గొన్నారు.

భవనాలు, లేఅవుట్లకు లభించిన అనుమతుల సంఖ్య

ప్రాంతం	భవనాలు	లేఅవుట్‌లు
రంగారెడ్డి జిల్లా		
పెద్ద అంబర్‌పేట	3,562	12
బడంగ్‌పేట	13,637	19
జల్‌పల్లి	425	05
మీర్‌పేట	1,601	00
శంషాబాద్	115	03
తుర్కయంజాల్	7,457	16
మణికొండ	1,630	00
నార్సింగ్	702	10
బండ్లగూడజాగీర్	4,124	01
ఆదిభట్ల	740	30
తుక్కుగూడ	1,079	52
మేడ్చల్ జిల్లా		
బోడుప్పల్	7,445	02
పీర్జాదిగూడ	4,381	02
జవహర్‌నగర్	70	00
దమ్మాయిగూడ	3,369	12
నాగారం	3,993	08
పోచారం	4,165	09
ఘట్‌కేసర్	1,814	11
గుండ్లపోచంపల్లి	815	06
తూంకుంట	1,062	20
నిజాంపేట	1,355	04
కొంపల్లి	890	07
దుండిగల్	3,422	43
మొత్తం	67,853	272



తుక్కుగూడలో రియల్ భూమ్

✦ శివారు మున్సిపాలిటీల్లో అగ్రస్థానం ✦ గడిచిన ఐదేళ్లలో అత్యధిక లేఅవుట్లు
✦ ఉమ్మడి జిల్లాలో 67,853 భవన నిర్మాణాలు ✦ అనుమతుల జారీలో బడంగ్‌పేట ముందంజ

తుక్కుగూడ మున్సిపాలిటీలో రియల్ జోరు కొనసాగుతోంది. గడిచిన అయిదేళ్లలో ఈ పురపాలిక పరిధిలో రాష్ట్రంలోనే అత్యధిక లేఅవుట్లకు అనుమతులు జారీ కావడం గమనార్హం. భవన నిర్మాణ పర్మిషన్లలో బడంగ్‌పేట పురపాలిక ముందంజలో ఉంది. ఇక్కడ అయిదేళ్లలో భవన నిర్మాణాలకు అధికంగా అనుమతులు జారీ అయ్యాయి. ఔటర్ రింగ్‌రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ దూకుడు ఎక్కువగా కనిపిస్తోంది.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : ఉమ్మడిజిల్లా పరిధిలోని 23 పురపాలికల్లో అయిదేళ్లలో 67,853 భవన నిర్మాణాలకు ప్రభుత్వం (హెచ్ఎండీఏ, మున్సిపల్‌శాఖల నుంచి) అనుమతులు జారీ చేసింది. అలాగే 272 లేఅవుట్లకు అనుమతులు ఇచ్చింది. తాజాగా నగర శివార్లలోని 51 గ్రామాలను శివారు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ మున్సిపాలిటీలన్నింటినీ కూడా జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల శివార్లలోని మున్సిపాలిటీల ప్రగతి వివరాలను ప్రభుత్వం సేకరించింది. రియల్ ఎస్టేట్ అభివృద్ధి, ఇతర రంగాల్లో అభివృద్ధి, పన్నుల వసూళ్లు, నిధుల వినియోగం తదితర అంశాలకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయి అధికారుల నుంచి తీసుకుంది. ఈ డేటా ఆధారంగా హైదరాబాద్ మహానగరాన్ని మరింత విస్తరించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ అయిదేళ్లలో శివార్లలో జరిగిన ప్రగతిని దృష్టిలో పెట్టుకుని మరింత అభివృద్ధికి కొత్తబాటలు వేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ వివరాల ప్రకారం ఎయిర్‌పోర్టుకు అత్యంత సమీపంలో ఉన్న తుక్కుగూడ మున్సిపాలిటీ రియల్‌ఎస్టేట్‌లో ముందంజలో ఉంది. ఇక్కడ అత్యధికంగా అయిదేళ్లలో 52 లేఅవుట్లకు అనుమతులు జారీ చేశారు. అలాగే దుండిగల్‌లో 42, ఆదిభట్లలో 30 లేఅవుట్లకు అనుమతులు ఇచ్చారు. ఇక భవన నిర్మాణాల్లో బడంగ్‌పేట దూసుకుపోతోంది. ఇక్కడ అత్యధికంగా అయిదేళ్లలో 13637 భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చారు. తరువాత తుర్కయాంజల్‌లో 7457 భవనాలకు, బోడుప్పల్‌లో 7445, పీర్జాదిగూడలో 4381, బండ్లగూడ జాగీర్‌లో 4124భవన నిర్మాణాలకు అనుమతులు జారీ చేశారు.

అక్రమాలు అధికమే...

ఇదిలా ఉంటే అక్రమ లేఅవుట్లు, అక్రమ నిర్మాణాలు కూడా శివారు మున్సిపా లిటీల్లో అధికంగా ఉన్నాయి. పాత పంచాయతీ లేఅవుట్ల పేరుతో ఇప్పటికీ కొందరు వెంచర్లు నిర్మిస్తున్నారు. గతంలో పనిచేసిన సర్పం చ్‌లు, పంచాయతీ కార్య దర్శుల సంతకాలను ఫోర్జరీ చేయడం లేదా దొడ్డిదారిన వారితోనే పాత తేదీల్లో సంతకాలు చేయించి తప్పుడు పత్రాలు సృష్టిస్తున్నారు. ఇలా శివార్లలో వేలాది ప్లాట్లు ఉన్నాయి. తెలిసో తెలియకో కొనుగోలు చేసిన మధ్య తరగతి వర్గాలవారు తరువాత అనుమతులు రాక ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం ఇవ్వడంతో కొందరు దీన్ని సద్వినియోగం చేసుకున్నారు.

ముసాయిదా జాబితాపై
అభ్యంతరాలుంటే తెలపాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 18 : గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాను ఈనెల 13న ప్రచురించడమైనదని, దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీ వరకు స్వీకరిస్తామని తెలిపారు. 19వ తేదీన మండల స్థాయి నాయకులతోనూ సమావేశం నిర్వహిస్తామన్నారు. 26న అభ్యంతరాల డిస్పోజ్, 28న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వివరించారు. గ్రామాలలో నివాసం ఉండని వారివి, వివాహం చేసుకొని వెళ్లిన, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని.. ఒకే కుటుంబంలో ఉండేవారి పేర్లను ఒకే వార్డులో ఉండేలా జాబితా తయారు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సందర్భంగా కోరారు. దీనిపై అదనపు కలెక్టర్ స్పందించారు. పంచాయతీలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, నాయకులు సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకొని ఫైనల్ జాబితా తయారు చేస్తామని తెలిపారు. సమావేశంలో జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, నాయకులు బోసుపల్లి ప్రతాప్, దొండ రమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నిట్టూ జగదీష్, సీపీఎం నాయకుడు పగడాల యాదయ్య, బి.సామేల్ తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ ద్వారా యువతకు ఉపాధి

సీవోవోగా బాధ్యతలు స్వీకరించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా నుంచి నియామక ఉత్తర్వులు స్వీకరిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఆమనగల్లు , సెప్టెంబరు 18: తెలంగాణ రాష్ట్ర అకాడమీ ఫర్ స్కిల్, నాలెడ్జ్(టాస్క్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని టాస్క్ కార్యాలయంలో సీఈవో శ్రీకాంత్ సిన్హా సమక్షంలో సుంకిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొనసాగే టాస్క్ సీవోవోగా సుంకిరెడ్డి మే 31న నియమితులయ్యారు. కాగా ఆయన అమెరికాలో ఉండడంతో బాధ్యతలు చేపట్టలేదు. సీఈవో శ్రీకాంత్ సిన్హా నుంచి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తన సతీమణి నవీన, తల్లిదండ్రులు సుహాసిని కృష్ణారెడ్డిలతో కలిసి నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. అనంతరం ఆయనను టాస్క్ అధికారులు, సిబ్బంది, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. అకాడమీకి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. వృత్తి నైపుణ్యం ఉన్న యువతను గుర్తించి వారికి ఉపాధి, ఉద్యోగ కల్పనకు టాస్క్ ద్వారా కృషి చేస్తానని రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. యువతలో వృత్తి నైపుణ్యం పెంపొందించడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, ఇందులోభాగంగా ముచ్చర్ల ఫ్యూచర్ సిటీలో 200ఎకరాలలో స్కిల్ యూనివ ర్సిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తుందని సుంకిరెడ్డి పేర్కొన్నారు. రెండేళ్లలో కల్వకుర్తి నియోజకవర్గంలో యువత, విద్యార్థుల్లో వృత్తి నైపుణ్య శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. తనకు టాస్క్ సీవోవోగా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబుకు సుంకిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండ్లీ రాములు, పాలకుర్ల రవికాంత్ గౌడ్, దళపతి గౌడ్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, రాజశేఖర్, కాలే మల్లయ్య, కుమార్‌గౌడ్, అప్పం శ్రీను, ఎంగిళి బాలకృష్ణ, మల్లేశ్ నాయక్, పంతూనాయక్, కిషన్, అంజి నాయక్, చంద్రశేఖర్, అభినవ్ రెడ్డి, సురేశ్‌రెడ్డి, ఇమ్రాన్‌బాబా, రమేశ్, మహేశ్ పాల్గొన్నారు.

ఫార్మాసిటీ వద్దే వద్దు..



ఫార్మాసిటీ రద్దు చేయాలని సీఎంకు రాసిన పోస్టుకార్డు చూపుతున్న నానక్‌నగర్ రైతులు


యాచారం, సెప్టెంబరు 18 : మండలంలోని మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాలలో ఫార్మాసిటీ ఏర్పాటు చేయొద్దని రైతులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌కు స్పందించాలని బుధవారం నానక్‌నగర్‌కు చెందిన 200 మంది రైతులు సీఎం రేవంత్‌కు పోస్టుకార్డు రాసి పంపించారు. తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని గ్రామ రైతులతో పాటు మండల ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ హెచ్చరించింది. అధికారులు తమ భూములు బలవంతంగా లాక్కునేందుకు చూస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఒక మాట.. ఎన్నికల తరువాత మరోమాట చెప్పి మోసం చేస్తున్న ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

విలీన గ్రామాల పేర్లు తొలగించండి

ఎన్నికల కమిషన్‌కు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ లేఖ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : నగర శివార్లలోని పురపాలికల్లో ఇటీవల విలీనం చేసిన గ్రామాల పేర్లను పంచాయతీ ఎన్నికల ప్రక్రియ నుంచి తొలగించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. ఇటీవల నగర శివార్లలోని రీజినల్ రింగురోడ్డుకు ఆనుకొని ఉన్న గ్రామాలను ప్రభుత్వం సమీప పురపాలికల్లో విలీనం చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ప్రభుత్వం ఆర్డినెన్స్ కూడా జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలోని 40 గ్రామాలను శివారు పురపాలికల్లో విలీనం చేశారు. ఇదిలా ఉంటే త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో విలీన గ్రామాల పేర్లను పంచాయతీ ఎన్నికల ప్రక్రియ నుంచి తొలగించాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కోరారు.

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు : కలెక్టర్



ఆర్డీవోకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ శశాంక

షాద్‌నగర్ /కొత్తూరు/ నందిగామ, సెప్టెంబరు 18: అర్హులందరికీ త్వరలోనే డబుల్ బెడ్రూం ఇళ్లను అందజేస్తామని కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలం గుండ్లకుంట శివారులో నిర్మించిన 'డబుల్'ఇళ్లను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇళ్ల పంపిణీకి త్వరలో మున్సిపల్, ఆర్అండ్‌బీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించి నివేదిక అందజేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయిందని చెప్పారు. వీటిని రెండునెలల్లో పూర్తిచేసి అందజేస్తామన్నారు. అలాగే కొత్తూర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిర్మించిన డబుల్‌బెడ్రూంలను కలెక్టర్ పరిశీలించారు.

కాస్మోపాలిటన్ డెక్కన్‌పై సెమినార్

● హాజరైన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రెడ్డి

రంగారెడ్డి అర్బన్, సెప్టెంబర్ 18: గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో కాస్మోపాలిటన్ డెక్కన్‌పై బుధవారం సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హైదరాబాద్ పాత బస్తీలోని తన కుటుంబ అనుభవాల గురించి వివరించారు. నిజాం కాలంలో కొండా వెంకట రంగారెడ్డి పని చేసిన విధానాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ సయ్యద్ ఐనూర్ హసన్, ప్రొఫెసర్ సల్ మహమ్మద్, ఢిల్లీ ఉర్దూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ సీమా అల్వీ, ప్రొఫెసర్ సల్మా ఫారూఖీ, శ్రీమతి అభి నారాయణ లాంబా, ఆసిఫ్ మాలిద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులు ఆణిముత్యాలు



విజేతలకు షీల్డ్ అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్, సెప్టెంబరు 18: గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ఆణిముత్యాలుగా పేరు ప్రఖ్యాతలు సాధిస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇన్ముల్‌నర్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. క్రీడకారులు గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. ఇందుకు పీడీలు వారికి తగిన శిక్షణ ఇచ్చి తీర్చి దిద్దాలన్నారు. షాద్‌నగర్ ప్రాంత క్రీడాకారులు ఇప్పటికే అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు. క్రీడకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందన్నారు. షాద్‌నగర్‌లోని స్టేడియంలో మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు రూ.20కోట్లు మంజూరు చేశామని ఎమ్మెల్యే గుర్తుచేశారు. అలాగే కొందుర్గులో నూతన స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న 370జీవోను రద్దు చేసి వారు కోరుకున్న పాఠశాలలకు బదిలీలు చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల స్థాయిలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శంకర్ షీల్డ్‌లను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో కిష్టారెడ్డి, ఎస్‌జీఎఫ్ జోనల్ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్‌రెడ్డి, అంగోర్‌నాయక్, చంద్రశేఖర్, ప్రసన్నలక్ష్మి, ఏఏపీసీ చైర్మన్ తయ్యబ, పీడీలు శ్రీలత, నవనీత, మోనాలిసా, జగదీష్, చంద్రశేఖర్, శిరీష, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్‌రెడ్డి, జె.సుదర్శన్‌గౌడ్, ఆగీర్ రవి కుమార్‌గుప్తా, దేవేందర్‌ముదిరాజ్, లింగంనాయక్, సిరాజ్, కొమ్ము కృష్ణ, రవినాయక్, హబీబ్, సురేందర్, శంకర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో శైలజారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబరు 18: మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మహేశ్వరం ఎంపీడీవో శైలజారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరంలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్డీఏ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతిపెద్ద నేరమన్నారు. రోజూ ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు, చిన్నారులు అక్రమ రవాణాకు గురవుతున్నారని, ముఖ్యంగా పేదమధ్య తరగతి వారు ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గురవుతున్నారని తెలిపారు. ఇలాంటి వాటిపై ప్రతీ యువతి, మహిళ అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతీ గ్రామంలో ప్రజ్వల సంస్థ, మహిళా సంఘాలు కూడా మహిళలకు, అమ్మాయిలకు, బాలికలకు అవగాహన కలిగేలా సూచన లు, సలహాలు ఇవ్వాలన్నారు. అమ్మాయిలు సెల్‌ఫోన్ల వాడకంపై తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు.కార్యక్రమంలో ఏపీఎం సత్యనారాయణ, ప్రజ్వల సంస్థ కోఆర్డినేటర్ సురేష్‌కుమార్, ఏపీవో పరిమళ, ప్రజ్వల ప్రతినిధులు అనిల్‌కుమార్, అంబర్‌సింగ్, మిథాలిరాజ్, రాజాబాబు, వీరాంజనేయులు, యాదయ్య, సరోజ, నర్సింగరావు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పీహెచ్‌సీలు

● అందుబాటులో లేని వైద్య సేవలు

● ఇబ్బంది పడుతున్న పేదలు



పెచ్చులూడుతున్న ఇర్విన్ ఆస్పత్రి భవనం

మాడ్గుల, సెప్టెంబరు 18: మాడ్గుల మండలంలోని పలు ప్రభుత్వాస్పత్రుల శిథిలావస్థకు చేరాయి. ఇర్విన్ పీహెచ్‌సీని 2009లో నిర్మించారు. గోడలు, పైకప్పు పాడై ఆస్పత్రి ఉరుస్తోంది. మాడ్గుల పీహెచ్‌సీ 24గంటల ఆస్పత్రిగా కొనసాగుతున్నా వసతులు అంతంత మాత్రమే. రెగ్యులర్ వైద్యుడు లేరు. మాడ్గుల, ఇర్విన్ ఆస్పత్రుల్లో వైద్యులు సరిగ్గా విధులు రావడం లేదని రోగులంటున్నారు. సిబ్బంది కొరతా నెలకొంది. సర్కారు దవాఖానాల్లో వైద్య సేవలు సరిగ్గా అందక ప్రజలు ఆర్థిక ఇబ్బందులున్నా ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. గ్రామీణ పేదలకు ఏదైనా ఆరోగ్య సమస్యొస్తే అప్పు చేసి ప్రైవేట్‌కు వెళ్తేనే చికిత్స అందే పరిస్థితి నెలకొంది. సర్కారీ వైద్యం ప్రజలకు అందని ద్రాక్షగానే మిగుల్తోంది. స్థానికంగా అందుబాటులో ఉన్న ఆర్ఎంపీలు తెలిసీ తెలియని వైద్యం చేస్తున్నారు. ఉన్నవీ లేనివి టెస్టులు చేయించి రోగుల ఇల్లు గుల్ల చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మారుమూల మండలమైన మాడ్గులలో ప్రభుత్వ వైద్య సేవలను మెరుగుపర్చాల్సి ఉంది. మండల పరిధిలోని పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లలో అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించి మందులను అందుబాటులో ఉంచాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పారిశుధ్యంపై వెంటనే స్పందిస్తున్నాం

● ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ పి.రవీంద్రసాగర్



ఇంటర్వ్యూ...

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 18: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పారిశుధ్యం నెలకొల్పేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఎవరూ ఆరుబయట చెత్త వేయవద్దని బుట్టల్లో నిల్వచేసి మున్సిపల్ వాహనాల్లోనే వేయాలని మున్సిపల్ కమిషనర్ పి.రవీంద్రసాగర్ అన్నారు. ఆయన ఆంధ్రజ్యోతికిచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: పురపాలికలో పారిశుధ్య సిబ్బంది కొరత ఉందా?

జవాబు: పారిశుధ్య సిబ్బంది కొరత ఉంది. అదనపు సిబ్బందిని నియమించుకునేందుకు సీడీఎంఏ అనుమతికి లెటర్ రాశాం. ప్రస్తుతం 89మంది పారిశుధ్య సిబ్బంది ఉన్నారు. అన్ని విభాగాలతో కలుపుకొని 128మంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. మరో వంద మంది పారిశుధ్య సిబ్బంది అవసరముంది.

ప్రశ్న: ఇతర విభాగాల్లోనూ సిబ్బంది కొరత ఉంది కదా?

జవాబు: మేనేజర్ పోస్టు, మూడు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీల్ పోస్టులు ఖాళీగా ఉంది. టీపీబీవో మీర్‌పేట్ కార్పొరేషన్ నుంచి డిప్యుటై వారానికోసారి వస్తున్నారు. రెండు సీనియర్ అసిస్టెంట్లలో ఒకరు డిప్యుటేషన్‌లో ఉన్నారు.

ప్రశ్న: చెత్త సేకరణ వాహనాలు?

జవాబు: చెత్త సేకరణకు 10 ఆటోలు, ఐదు ట్రాక్టర్లు ఉన్నాయి. చెత్త నిల్వ పేరుకోకుండా వెంటనే డంపింగ్ యార్డుకు తరలిస్తున్నాం.

ప్రశ్న: ప్రైవేట్ షాపింగ్ కాంప్లెక్స్‌లకు పార్కింగ్ స్థలాలు వదలక రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారుకదా?

జవాబు: వాస్తవమే. గతంలో నిర్మించిన ఈ భవనాలకు చాలా వరకు పార్కింగ్ లేదు. ఇది సమస్యే. ఇప్పుడు కొత్తగా నిర్మించే భవనాలకు ఖచ్చితంగా సెట్ బ్యాక్‌తోనే అనుమతులిస్తున్నాం.

ప్రశ్న: ఆస్తి పన్నుల రాబడి ఎంత?

జవాబు: ఏడాదికి రూ.4.3కోట్లు ఆస్తిపన్నులు రావాలి. మొత్తంగా రూ.4.5కోట్ల బకాయిలున్నాయి. మున్సిపల్ సిబ్బంది జీతాలకే నెలకు రూ.30లక్షల వ్యయం అవుతుంది.

ప్రశ్న: ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై ఏ చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని వీలైనంతమేర తగ్గించే ప్రకయత్నంలో ఉన్నాం. ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని దుకాణదారులకు ఆదేశాలిచ్చాం. ఒక స్పెషల్ టీం ఏర్పాటుచేసి దుకాణాలు, పండ్లు/పూలు, మటన్, చికెన్ షాపుల్లో ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా విధిస్తున్నాం.

శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై
చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ నాయకులు

కందుకూరు, సెప్టెంబరు 18 : బాలల ప్రాథమిక హక్కులను హరిస్తున్న శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు బుధవారం మండల విద్యావనరుల కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సంఘం నాయకులు సామ సురేందర్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసి వారు మాట్లాడారు. శ్రీ చైతన్య పాఠశాల పక్కనే వైన్స్ షాపులు ఉన్నట్లు తెలిపారు. పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలను నడపడం లేదని, జిల్లా విద్యాధికారులు పాఠశాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హనుమంతుల అరుణ్‌కుమార్, ఢిల్లీ అనిల్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హీ సేవ'లో ప్రజలు భాగస్వాములు కావాలి



కడ్తాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, స్థానికులు

కడ్తాల్/కొత్తూర్/యాచారం, సెప్టెంబరు 18 : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీటీసీల సంఘం మాజీ జిల్లా గౌరవాధ్యక్షుడు, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. డ్రెయిన్ల నిర్వహణ, ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు, బహిరంగ మలమూత్ర విసర్జనతో వచ్చే వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై పంచాయతీ సిబ్బంది, మహిళలు, వైద్య, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కడ్తాలలో బుధవారం స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ నిర్వహించారు. గూడూరు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, మహిళా సంఘాల సభ్యులు, ఆశాలు పాల్గొన్నారు.

కొత్తూరు మున్సిపాలిటీ పెంజర్ల రోడ్డులో గల కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ అధికారులు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. స్వచ్ఛతా హీ సేవ 2024లో భాగంగా విద్యార్థులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులు శుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. మున్సిపల్ సిబ్బంది, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాచారం ఎంపీడీవో నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్‌లో పంచాయతీ కార్యదర్శులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో చెత్త లేకుండా శుభ్రం చేయించాలని, మురుగు కాలువల్లో పూడిక తీయాలన్నారు. పాఠశాలల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఏపీవో లింగయ్య, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ శివశంకర్‌రెడ్డి, ఏపీవో సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణపతుల నిమజ్జనాలు



షాబాద్‌లో రూ.19లక్షలకు లడ్డూను దక్కించుకున్న మహేష్, రవీందర్ తదితరులు

షాబాద్, సెప్టెంబరు 18:వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా మండలంలో గణనాథులకు ప్రజలు పూజలు నిర్వహించి మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. షాబాద్ గణేష్‌చౌక్ విఘ్నేశుడి లడ్డూను రూ.19లక్షలకు మహేష్, రవీందర్ దక్కించుకున్నారు. శివాలయం లడ్డూను మ్యాదరి సందీప్ రూ.1.67లక్షలకు, ముదిరాజ్ కాలనీ లడ్డూను వానరసేన, కాళికాలయ గణేశ్ లడ్డూను శ్రీనివాస్ రూ.99,999లకు చొప్పున దక్కించుకున్నారు. పూజలానంతరం గణపతులను పహిల్వాన్ చెరువులో నిమజ్జనం చేశారు.

శంషాబాద్ రూరల్: మండలంలోని నర్కూడ ముదిరాజ్ సంఘం వినాయకుడి లడ్డూ రూ.4.22లక్షలు పలికింది. వేలంలో లడ్డూను నీరటి పెంటయ్య దక్కించుకున్నారు. గతంలోనూ తాను గణేశ్ లడ్డూను పొడానని, వ్యాపారంలో కలిసొచ్చిందని పెంటయ్య చెప్పారు. కాం గ్రెస్ నాయకులు నీరటి రాజు, శేఖర్, నీరటి కృష్ణ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: తుర్కగూడలో నవభారత్ యూత్ వినాయక మండప లడ్డూను ఏనుగు బుచ్చిరెడ్డి రూ.68వేలకు దక్కించుకున్నారు.

ఆమనగల్లు: ఆమనగల్లులోని పోస్టాఫీస్ కాలనీలో భజరంగ్ యూత్ ఏర్పాటుచేసిన గణేశ్ లడ్డూను వేలం వేశారు. రూ.1.7లక్షలకు పట్టణానికి చెందిన కౌకుంట్ల శరత్‌రెడ్డి దక్కించుకున్నారు. ధనలక్ష్మి మాలను రూ.1.02లక్షలకు మంచుకొండ చంద్రశేఖర్, కలశాన్ని రూ.55,116కు విష్ణుమూర్తి వేలంలో దక్కించుకున్నారు.

కడ్తాల్: గాన్గుమర్ల తండాలో నిమజ్జన వేడుకలు నిర్వహించారు. నవతరం యూత్ ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద పూజల్లో మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీ ప్రధానకార్యదర్శి బిక్యానాయక్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకుడు శంకర్, సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్‌పతి, సేవ్యనాయక్ పాల్గొన్నారు. పెద్ద లడ్డూను రూ.2.1లక్షలకు రాకేశ్‌నాయక్, చిన్న లడ్డూను రూ.1.52లక్షలకు శంకర్‌నాయక్ దక్కించుకున్నారు. శ్రీను, భీమన్, హేమ్లు,మునేశ్‌పాల్గొన్నారు.

కందుకూరు: పులిమామిడి చౌడమ్మ చెరువులో నిమజ్జనాన్ని నిర్వహించారు. లడ్డూను వేలంలో మాజీ వైఎస్ ఎంపీపీ అనేగౌని సంధ్యదామోదర్‌గౌడ్ రూ.4.45లక్షలకు దక్కించుకున్నారు

యాచారం: నల్లవెల్లిలో గణేశ్ లడ్డూను వరికుప్పల శ్రీనివాస్ రూ.1.75లక్షలకు దక్కించుకున్నాడు. నక్కెర్తిసింగారంలో 1.21లక్షలకు సమతా రాఘవేందర్‌రెడ్డి లడ్డూ దక్కించుకున్నారు.



నర్కూడ ముదిరాజ్ సంఘం వినాయకుడి లడ్డూను సొంతం చేసుకున్న పెంటయ్య

మొయినాబాద్: కేతిరెడ్డిపల్లిలో దుర్గయూత్ గణేశ్ లడ్డూను రూ.3.21లక్షలకు పి.చంద్రారెడ్డి కైవసం చేసుకున్నారు. పండ్లను రూ.61వేలకు కె.రామచారి దక్కించుకున్నారు.

● **శంషాబాద్:** శంషాబాద్‌లో బుధవారం రాత్రి వినాయక నిమజ్జనాన్ని నిర్వహించారు. భారత్‌చౌరస్తా, జెండాచౌరస్తా, శక్కరిమఠం, కాపుగడ్డ, గొల్లగడ్డ, సిద్దాంతి, మధురానగర్, ఆర్బీనగర్, ఆదర్శనగర్, ఇంద్రారెడ్డినగర్, రాళ్లగూడ, కోత్వాల్‌గూడల్లో వినాయకులను నిమజ్జనాలకు తరలించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, వైస్‌చైర్మన్ గోపాల్‌యాదవ్ కౌన్సిలర్లు పూజలు నిర్వహించారు.



ఆమనగల్లు: రూ.1.7 లక్షలకు లడ్డూను దక్కించుకున్న శరత్‌రెడ్డి



కడ్తాల్ :వినాయకుడి లడ్డూతో శంకర్‌నాయక్



ఇబ్రహీంపట్నం: గణేష్ లడ్డూను దక్కించుకున్న ఏనుగు బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులు



కందుకూరు: పులిమామిడిలో 4.45లక్షలకు లడ్డూను దక్కించుకున్నమాజీ వైఎస్ ఎంపీపీ సంధ్యాదామోదర్‌గౌడ్



యాచారం: లడ్డూను దక్కించుకున్న వరికుప్పల శ్రీనివాస్



మొయినాబాద్ : కేతిరెడ్డిపల్లిలో వేలంలో లడ్డూను దక్కించుకున్న చంద్రారెడ్డి

ఐక్యతను చాటుతున్న నిమజ్జనోత్సవం



వేదికపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు 18: షాద్‌నగర్‌లో వినాయక నిమజ్జనోత్సవం పార్టీలను ఒకే వేదికపైకి తెచ్చి ఐక్యతను చాటుతోంది. మున్సిపాలిటీ, సిటీ కేబుల్, వినాయక ఉత్సవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో మొయిన్‌రోడ్డుపై స్వాగత వేదికను ఏర్పాటు చేస్తారు. పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు వేదికపై ఉండి వినాయక శోభాయాత్రకు పూలు చల్లుతూ స్వాగతం పలుకుతారు. మంగళవారం రాత్రి కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వీహెచ్‌పి నేత రమేష్, కాంగ్రెస్ నాయకులు విశ్వం, బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, బీజేపీ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, బాబయ్య, మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పాల్గొని పట్టణ ఐక్యతను చాటి చెప్పారు.

చేవెళ్ల మోడల్ స్కూల్
ప్రిన్సిపాల్‌గా చిన్నపురెడ్డి

చేవెళ్ల, సెప్టెంబరు 18 : చేవెళ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా తిరుమల రెడ్డి చిన్నపురెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం రెండు రోజుల క్రితం మోడల్ ప్రిన్సిపాళ్లను బదిలీ చేసింది. చేవెళ్ల స్కూల్ ప్రిన్సిపాల్‌గా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లోని స్కూల్ ప్రిన్సిపాల్‌గా పని చేసిన తిరుమలరెడ్డి చిన్నపురెడ్డి చేవెళ్లకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు తీసుకున్నారు. గత 11సంవత్సరాలుగా చేవెళ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పని చేసిన టేనవతి ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన రిలీవ్ అయ్యారు.

సంక్షిప్తంగా...

● **కేశంపేట:** కొండారెడ్డిపల్లికి చెందిన ఏర్పుల పార్వతమ్మ మంగళవారం మృతిచెందారు. బుధవారం బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5వేల నగదును అందించారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటామని చెప్పారు. ఉదయ్‌కుమార్ గౌడ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

● **కడ్తాల్:** న్యామతాపూర్‌నకు చెందిన ఉడుతల జ్యోతి అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె మృతదేహానికి నాయకుడు బోడాసు మహేశ్ నివాళులర్పించారు. మృతురాలి భర్త మహేశ్, కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

● **కందుకూరు:** గురుకుల పాఠశాలల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలని, జీవో 16ను వెంటనే రద్దు చేయాలని ఎస్‌యూటీఎఫ్ జిల్లా జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఎన్ఆర్ఐ క్యాంపస్‌లో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులతో కలిసి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గురుకులాల విద్యార్థులకు అరకొర వసతులు కల్పిస్తోందన్నారు. జీవో 16ప్రకారం టీచర్ల పనివేళల మార్పును ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకురాలు కల్పన, గురుకులం ప్రిన్సిపాల్ శ్రీకిరణ్, యూనియన్ మండల బాధ్యులు దీప, బుగ్గ రాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

● **ఇబ్రహీంపట్నం:** ఈ నెల 25న ఇబ్రహీంపట్నంలో మత్స్యకారుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్న ట్లు తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చెనమోని శంకర్ తెలిపారు. ఈ సదస్సుకు సంబంధించి బుధవారం ఇబ్రహీంపట్నంలో వాల్‌పోస్టర్‌ను మత్స్యకారులతో కలిసి విడుదల చేశారు. మంచాల బైపాస్ రోడ్డు పక్కన ఉన్న ఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించే ఈ సదస్సులో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వాకిటి శ్రీహరి, ముఠాగోపాల్, మత్స్యశాఖ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

చేతిరాతపై పట్టు సాధించాలి



విద్యార్థులతో చేతిరాత నిపుణుడు ఎజాజ్

షాబాద్, సెప్టెంబరు 18 : విద్యార్థులు చదువుతో పాటు చేతిరాతపై పట్టు సాధించాలని చేతిరాత నిపుణుడు ఎజాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం అక్షర టాలెంట్ స్కూల్ విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. చేతిరాత అందంగా ఉంటేనే మార్కులు బాగా వస్తాయన్నారు. కరస్పాండెంట్ రాజుగౌడ్ మాట్లాడుతూ.. మారుతున్న ప్రమాణాలకు అనుగుణంగా విద్యనందించి, సాంకేతిక నిపుణులతో విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కడ్తాల్, సెప్టెంబరు 18 : ఆమనగల్లు కోర్టులో ఈ నెల 28న నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కడ్తాల్ సీఐ శివప్రసాద్ బుధవారం తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, భూతగాదాలు, చీటింగ్ కేసులు చిట్‌ఫండ్, కొట్లాట కేసులు, ఇతర చిన్న కేసుల్లో రాజీ చేసుకోవాలని సూచించారు. అందరూ సోదరభావంతో మెలగాలని కోరారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

చేవెళ్ల, సెప్టెంబరు 18 : ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్ అన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో స్వచ్ఛ భారత్ అభియాన్ నిర్వహించారు. ప్లాస్టిక్‌కవర్లు, చెత్తను తొలగించారు. ప్రతొక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. విద్యార్థులు అనిల్, శివ, నితీష్, ప్రణయ్, హరీష్, అఖిల, ప్రవళిక, సంధ్య, శిరీష, సలోని, అమూల్య, భానుశ్రీ, ఉన్నారు.

కార్యకర్తలను కాంగ్రెస్ ఆదుకుంటుంది



సత్యనారాయణను పరామర్శిస్తున్న యాట నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, సెప్టెంబరు 18: కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యనాయక్ అన్నారు. మన ప్రభుత్వమే ఉందని, పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండాలని సూచించారు. కడ్తాలకు చెందిన సీనియర్ నాయకుడు బోళ్ల సత్యనారాయణ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. బుధవారం నాయకులు ఆయనను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ప్యాక్స్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ పాలకుర్ల రాములు, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో వసతులు కల్పించాలి

తలకొండపల్లి, సెప్టెంబరు 18:ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వసతులు కల్పించి మెరుగైన వైద్యసేవలు అందించాలని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ కోరారు. చుక్కాపూర్‌లో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, కామినేని ఆసుపత్రి, ఆమనగల్లు లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ అఖిల్, అనిల్, వైద్య సిబ్బంది 261మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ట్రాక్టర్‌ను ఢీకొని యువకుడి దుర్మరణం

షాద్‌నగర్ రూరల్, సెప్టెంబరు 18: మండల పరిధి వెలిజర్ల శివారులో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన అలోక్(29) చటాన్‌పల్లి శివారులోని చాక్లెట్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇన్ముల్‌నర్వ నుంచి బైక్‌పై రాత్రి 8గంటలకు విధులకు వస్తుండగా వెలిజర్ల శివారులో ఆగి ట్రాక్టర్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. అలోక్ అత్త గీతాంజలి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

పట్టపగలు రెండిళ్లలో చోరీ

● బంగారు, వెండి అభరణాలు, నగదు అపహరణ



పరిశీలిస్తున్న పోలీసులు

కొత్తూర్, సెప్టెంబరు 18: కొత్తూర్‌లో బుధవారం పట్టపగలే దొంగలు రెండు ఇళ్ల తాళాలు బద్దలు కొట్టి దోచుకుపోయారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. ఓ బ్యాంక్‌లో పనిచేస్తున్న బాలు తన కుటుంబ సభ్యులతో కలిసి మల్లికార్జునకాలనీ లో అద్దెకుంటున్నాడు. బాలు ఉద్యోగానికి వెళ్లగా, అతడి భార్య సుమిత్ర ఇంటికి తాళం వేసి మధ్యాహ్నం మార్కెట్‌కు వెళ్లింది. ఆమె అరగంటలో వచ్చేలోపే ఇంట్లో చోరీ జరిగింది. దొంగలు బీరువాను బద్దలుకొట్టి బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారు ఆభరణాలు, 7వేల నగదును ఎత్తుకపో యారు. అలాగే భవానీనగర్‌లో రింకూదేవి కుటుంబం అద్దెకుంటోంది. ఆమె కిరాణా కొట్టు నడుపుతోంది. ఇంటికి తాళం వేసి కిరాణ దుకాణానికి వెళ్లింది. మధ్యాహ్నం ఇంటికొచ్చేసరికే ఇంట్లో దొంగలు పడ్డారు. బీరువాలోని 20వేల నగదు, 20తులాల వెండి ఆభరణాలు దోచుకున్నారు. ఈ రెండిళ్లను పోలీసు లు పరిశీలించారు. క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించారు. సుమిత్ర, రింకూదేవి ల ఫిర్యాదుల మేరకు కేసులు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరిపై కేసు

శంషాబాద్ రూరల్, సెప్టెంబరు 18: మండలంలోని పెద్దషాపూర్ గ్రామంలోని ఓ కిరాణ దుకాణంలో మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. బుధవారం గ్రామంలో ముత్యం రాఘవేందర్ కిరాణ దుకాణంలో 23బీరు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే గండిగూడలో కంచమీది మల్లేశ్‌కు చెందిన లక్ష్మి కిరాణ దుకాణంలో 65బీరు, విస్కీ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై నర్సింహారావు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

శంషాబాద్ రూరల్, సెప్టెంబరు 18 : గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైన సంఘటన బుధవారం మండలంలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తొండుపల్లి మజీద్ పక్కాన శవం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు చేరుకుని పరిశీలించారు. మృతుడు కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలో బిక్షాటన చేసినట్టు స్థానికులు తెలిపారు. అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు తెల్లని బనియన్, బ్లాక్ ప్యాంట్ ధరించాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. సంబంధీకులెవరైనా ఉంటే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

వ్యక్తి అదృశ్యం



ఆనంద్

శంషాబాద్ రూరల్, సెప్టెంబరు 18 : వ్యక్తి అదృశ్యమైన సంఘటన శంషాబాద్ మండలంలో చోటు చేసుకుంది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నర్కూడకు చెందిన బత్తుల హర్షిత, బత్తుల ఆనంద్ (25) గత కొన్నేళ్ల కింద ప్రేమవివాహం చేసుకున్నారు. ఈ నెల 16న మధ్యాహ్నం 3గంటలకు భార్యాభర్తలు గొడవపడ్డారు. అదే రోజు ఆనంద్ ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఎక్కడా అతడి ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోయిన సెల్‌ఫోన్ల అప్పగింత

కడ్తాల్, సెప్టెంబరు 18: మండల పరిధిలో నలుగురు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌తో కనుగొని రికవరీ చేసి బుధవారం బాధితులకు అప్పగించారు. సీఐ తెలిపిన మేరకు సాయిరెడ్డిగూడకు చెందిన వాసు, హైదరాబాద్‌కు చెందిన సందీప్, కడ్తాల్‌కు చెందిన గిరి, రావిచేడ్‌కు చెందిన సంతోష్ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. అపహరించిన వారి నుంచి పోలీసులు టెక్నాలజీతో సెల్‌ఫోన్లను రికవరీ చేసుకొని అప్పగించారు. ఎస్సై వరప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.